www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 7 సెప్టెంబర్ 2023

ఎస్‌పి అన్బురాజన్‌కు సన్మానం



ఎస్‌పి అన్బురాజన్‌ను సన్మానిస్తున్న నాయకులు

కడప: కడప జిల్లా ఎస్‌పిగా పనిచేస్తూ అనంతపురం జిల్లాకు బదిలీపై వెళుతున్న అన్బురాజన్‌ను బుధవారం ఎపిఎస్ సభ్యులు బండి జకరయ్య, కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.ఎ.సత్తార్, పార్టీ నాయకులు, టిడిపి నాయకులు సుబ్బరాయుడు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూలబొకే అందజేసి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా సామాన్య జనానికి అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై వెంటనే స్పందిస్తూ పని చేసినంత కాలం మంచి సేవలు ప్రజలకు అందిస్తూ సహకరించినందుకు ఎస్పీ అన్బురాజన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఖరీఫ్ సాగు అత్తెసరే

- 76 వేల ఎకరాల్లోనే విత్తనం
- జిల్లాలో 36.61 శాతమే సాగు
- 13.8 శాతం లోటు వర్షపాతం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఖరీఫ్ సాగుకు కత్తెర పడింది. గతేడాది సుమారు 70 శాతంతో పోలిస్తే 36 శాతం సాగుతో మందగమనం కొనసాగుతోంది. ఇదేతరహా పరిస్థితి కొనసాగితే 55 శాతం విస్తీర్ణంలో మాత్రమే పంటలు సాగయ్యే అవకాశం ఉందని జిల్లా వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. దశాబ్దానికిపైగా ఎన్నడూ లేని విధంగా పంటల సాగు పడిపోయింది. వర్షాభావం కారణంగానే పంటల సాగు ప్రశ్నార్థకంగా మారింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రెండ్రోజులు కిందటి వరకు -44 శాతం లోటు వర్షపాతం కొనసాగింది. ఈశాన్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రెండ్రోజులుగా కురిసిన మోస్తరు వర్షానికి లోటు వర్షపాతం కొనసాగుతోంది. నేటికీ -13.8 శాతం లోటు వర్షపాతం కొనసాగుతుండడం ఆందోళన కలిగిస్తోంది.

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో 1,88,978 ఎకరాల విస్తీర్ణంలో పంటలను సాగు చేయాలనేది వ్యవసాయశాఖ లక్ష్యం. జూన్ నుంచి నేటి వరకు 97 రోజుల్లో 305.2 మి.మీ వర్షపాతం నమోదు కావాల్సి ఉంది. 261 మి.మీ మాత్రమే నమోదు కావడం గమనార్హం. ఈ స్థాయి వర్షపాతం నమోదు కావడం రెండ్రోజుల కిందటి వర్షాలు 191 నుంచి 70 మి.మీ నమోదు కావడం గమనార్హం. ఖరీఫ్ సాగును ప్రశ్నార్థకంగా మారింది. ఈ లెక్కన -13.8 శాతం లోటు వర్షపాతం కొనసాగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. జిల్లాలోని 1,88,978 ఎకరాల విస్తీర్ణంలో 76 వేల ఎకరాల్లో మాత్రమే విత్తన పడడం వర్షాభావ పరిస్థితుల తీవ్రతకు అద్దం పడుతోంది. మిగిలిన 1.12 లక్షల ఎకరాల సాగు ప్రశ్నార్థకంగా మారింది. 81,376 ఎకరాల్లో వరి విస్తీర్ణంలో 24 వేల ఎకరాల్లో మాత్రమే వరి నాటు పడింది.

వదలని...వర్షాభావం

జిల్లాలో మినుము మినహా వరి సాగు దగ్గర నుంచి అన్ని పంటల సాగును పరిశీలిస్తే ఆందోళన కలిగిస్తోంది. సాగు విస్తీర్ణం తగ్గడం కారణాల్లో వర్షపాతాన్ని పరిశీలిస్తే 38.4 శాతం నుంచి -13.8 శాతం కొనసాగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. జూన్‌లో 69.2 మి.మీగానూ 38.7 మి.మీ శాతం, జులైలో 96.7 మి.మీ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, 77.4 మి.మీ మాత్రమే నమోదైంది. ఆగస్టులో 118.4 మి.మీ వర్ష పాతం నమోదులో 105.9 మి.మీ, సెప్టెంబర్‌లో 120 మి.మీ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా సాధారణ నమోదు కింద నేటికి 12 మి.మీ నమోదు కావాల్సి ఉంది. కానీ బంగాళాఖాతంలో అల్పన పరిస్థితుల నేపథ్యంలో 75.8 మి.మీ నమోదు కావడం ఉపశమనం కలిగించింది. ఖరీఫ్ సీజన్‌లో అత్యధికంగా 403.3 మి.మీ వర్షపాతం నమోదు కావాల్సి ఉంది. నేటి వరస్త ప్రాతిపదికన 305.2 మి.మీ నమోదు కావాల్సి ఉండగా 260 మి.మీ మాత్రమే నమోదు కావడం గమనార్హం.

బీళ్లుగా ఉన్న భూమి

వేరుశనగకూ వెతలే!

జిల్లాలో ప్రధాన ఆహారపు పంట వరి. 91 వేల ఎకరాలకుగానూ 24 వేల ఎకరాలను సాగును మినహాయిస్తే ఎటువంటి పురోగతి కనిపించడం లేదు. వేరుశనగ సాగు పరిస్థితిని గమనిస్తే ఆందోళన కలిగిస్తోంది. 10 వేల ఎకరాల్లో వేరుశనగ విత్తనం పడాల్సి ఉన్నట్లు తెలుస్తోంది. పత్తి సాగును పరిశీలిస్తే 52,839 ఎకరాలు సాగు కావాల్సి ఉండగా 21,105 ఎకరాల్లోనే విత్తనం పడింది. గతేడాది ఇదేసమయానికి సుమారు 50 వేల ఎకరాల్లో విత్తనం పడింది. ఇదేతరహాలో మోస్తరు స్థాయిలో విత్తిన పంటల వివరాలను పరిశీలిస్తే మొక్కజొన్న 2,232 ఎకరాలు, మినుములు 3,8 95 ఎకరాలు, కంది 4,075 ఎకరాలు, 3,285 ఎకరాల్లో సోయాబీన్, ప్రొద్దుతిరుగుడు 575 ఎకరాలు, పసుపు 1,285 ఎకరాల్లో విత్తనం పడింది.

36 శాతమే సాగు!

ఖరీఫ్ సీజన్ ఎన్నడూ లేని విధంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులకు లోనైంది. 1,88,978 ఎకరాల సాగు లక్ష్యానికిగానూ 76 వేల ఎకరాల్లో విత్తనం పడింది. ఇటువంటి క్షామ పీడిత పరిస్థితుల నేపథ్యంలో 36 శాతమే పంటల సాగుకు పరిమితమైంది. ఈలెక్కన సెప్టెంబర్ నెలాఖరు నాటికి సాగు పురోగతిని మరో 20 శాతానికి పెంచినప్పటికీ మూడు ఇంట ఒక వంతులు సాగుకు అవతలి వైపున ఉండడం ఆందోళన కలిగి స్తోంది.

కెసి కాలువపైనే ఆశలన్నీ..

ప్రతి ఏటా ఆగస్టు 16న కెసి కెనాల్‌కు నీటిని విడుదల చేస్తారు. సెప్టెంబర్ రెండవ వారం నడుస్తున్నప్పటికీ నీటి విడుదలపై స్పష్టత కొరవడింది. ఈలెక్కన కెసి కెనాల్ ఆయకట్టు పరిధిలోని 92 వేల ఎకరాల్లో పంటలు సాగుపై అయోమయం నెలకొంది. అత్యధికంగా 60 నుంచి 80 వేల ఎకరాల వరకు వరి సాగయ్యే అవకాశాలు ఉంది. ఈలెక్కన మిగిలిన 11 నుంచి 21 వేల ఎకరాల్లో ఇతర రకాల పంటల సాగు చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఏదేమైనా 2023 -24 ఖరీఫ్ సీజన్‌పై ఆశలు గల్లంతయ్యే అవకాశాలు పుష్కలముగా ఉన్నాయనే సంకేతాలు అందుతుండడం ఆందోళన కలిగిస్తోంది.

వైఎస్ఆర్ జలకళకు విద్యుత్ షాక్

- విద్యుత్ కనెక్షన్ ఏర్పాటుకు బ్రేక్
- జిల్లాలో నాలుగేళ్లలో 72 బోర్లే
- ఒక్కో రైతుపై రూ.1.10 లక్షల భారం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

వైఎస్ఆర్ జలకళ పథకానికి విద్యుత్ కష్టాలు తప్పడం లేదు. 2019 సార్వత్రిక ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన వైసిపి సర్కారు 2.5 ఎకరాల నుంచి ఐదు ఎకరాలు కలిగి అర్హులైన రైతులకు బోర్లు, మోటారు, కరెంట్ కనెక్షన్ సదుపాయాలను, ఐదు నుంచి 10 ఎకరాలు కలిగిన అర్హులైన రైతులకు బోరు ఖర్చును మా త్రమే భరిస్తూ వస్తున్న సంగతి తెలిసిందే. బోరు, మోటార్ల ఏర్పాటు ఖర్చుకు మించి కరెంటు కనెక్షన్ ఏర్పాటుకు మూడు నుంచి నాలుగు రెట్లు వ్యయం ఎక్కువ అవుతున్నట్లు గుర్తించింది. కరెంటు కనెక్షన్ నిబంధన కత్తిరింపులకు తెగబడింది. ఈ ఏడాది జూన్ నుంచి కరెంటు కనెక్షన్ల నిబంధనల నుంచి ఉపహరించుకుంది. ఫలితంగా రాష్ట్రంలోని వైఎస్ఆర్ జలకళ లబ్ధిదారులపై రూ.1.10 లక్షల నుంచి రూ.1.50 లక్షల భారం పడనుంది. కరెంటు ఖర్చుల వివరాల్లోకి వెళ్తే బోరు తవ్విన అనంతరం విద్యుత్ శాఖ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడానికి ఉద్దేశించి హార్స్ పవర్‌కు రూ.రెండు వేల చొప్పున 10 హార్స్‌పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడానికి అదనపు ఖర్చులను కలిపితే రూ.25 వేలు, బోరుకు, కరెంటు లైన్‌కు సగటున మూడు నుంచి ఐదు కరెంటు స్తంభాలను ఏర్పాటు చేయడానికి పోల్‌కు రూ.30 వేల చొప్పున మూడు నుంచి ఐదు కరెంటు పోల్స్‌కు రూ.1.20 లక్షల నుంచి రూ.1.50 లక్షలు ఖర్చు భరించాల్సి వస్తోంది. ఈలెక్కన జిల్లాలోని 7,093 దరఖాస్తుదారులకు సుమారు రూ.1000 కోట్ల చొప్పున రాష్ట్రంలోని 26 జిల్లాల రైతాంగంపై సుమారు రూ.26 వేల కోట్ల మేరకు భారం పడే అవకాశాలు ఉన్నట్లు ఓ అంచనా. ఇదిలాఉండగా 2019 నుంచి కడప జిల్లాలోని పులివెందుల, జమ్మలమడుగు, కమలాపురం, మైదుకూరు, ప్రొద్దుటూరు, రాజంపేట, బద్వేల్ నియోజకవర్గాల పరిధిలోని 8,893 మంది రైతులు దరఖాస్తులు చేసుకున్నారు. 7,093 మంది పేర్లను విఆర్‌ఒలు సిపారసు చేశారు. 2,204 దరఖాస్తుదారుల అర్హతలపై సర్వేను పూర్తి చేశారు. 2,007 దరఖాస్తులకు మాత్రమే పాలనాపరమైన అనుమతి లభించింది. 728 బోర్లను తవ్వినట్లు తెలుస్తోంది. 659 బోర్లలో నీటి వనరుల లభ్యత కనిపించింది. 191 బోర్లకు విద్యుత్ కనెక్షన్ కల్పించడం గమనార్హం. సదరు 191 బోర్లలో 169 మోటార్లకు అనుమతి లభించింది. 72 బోర్లకు మోటార్లను సరఫరా చేసినట్లు తెలుస్తోంది. మిగిలిన 97 బోర్లకు మోటార్లను సరఫరా చేయాల్సి ఉంది. వైసిపి నాలుగేళ్ల పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సొంత జిల్లాలోని 7,093 దరఖాస్తులకు 72 బోర్ల ఏర్పాటుకు పరిమితం కావడం విస్మయాన్ని కలిగిస్తోంది. ఈలెక్కన వైఎస్ఆర్ జలకళ పథకం కింద 10 శాతానికి మించి బోర్లు తవ్వకపోవడం గమనార్హం. 72 బోర్లు మినహా అర్హత కలిగిన దరఖాస్తులకు, అనుమతుల మేరకు తవ్విన, బోర్లకు మోటార్లు, విద్యుత్ కనెక్షన్ సదుపాయాలను కల్పించే అవకాశాలకు కత్తెర పడడం ఆందోళన కలిగిస్తోంది.

వ్యవసాయ బోరు వద్ద రైతులు

సొంతంగా బోరు వేసుకుంటున్న రైతు

తీర్మానాలను ప్రవేశపెడుతున్న తవ్వా ఓబులరెడ్డి

పాలెగార్ల వారసులకు పెన్షన్ పెంచాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

పాలెగార్ల వారసులకు ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ (తవర్జీ) మొత్తాన్ని ప్రస్తుత జీవన వ్యయాన్ని దృష్టిలో ఉంచుకుని పెంచాలని ఎపి పాలెగార్ల వారసుల సంక్షేమ సంఘం నాయకులు కోరారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఆ సంఘం రాయలసీమన స్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు వై.కేశవుల నాయుడు మాట్లాడుతూ తమ పూర్వీకులు ప్రజలకు సేవలు అందించారని పేర్కొన్నారు. చెరువు తవ్వకం, వ్యవసాయ అభివృద్ధి, దేవాలయాల నిర్మాణం చేశారని తెలిపారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణ త్యాగాలు చేసిన చరిత్ర పాలెగార్లకు ఉందని చెప్పారు. కడపలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రం ఏర్పాటు చేయాలని కోరారు. మొదటి కలెక్టర్ థామస్ మన్రో తమ భూములను లాక్కొని పెన్షన్ ఏర్పాటు చేశారన్నారు. ఆయన ఏర్పాటు చేసిన పెన్షన్ మొత్తం వస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుత జీవన పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పెన్షన్ మొత్తాన్ని పెంచాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె.జానకి రఘు, గౌరవాధ్యక్షులు రెడ్డెప్ప నాయుడు, సంయుక్త కార్యదర్శి వెంకటేశ్వర్లు, నాయకులు బలరామయ్య, సుబ్బయ్య నాయుడు, సోమశేఖర్, మంగమ నాయుడు పాల్గొన్నారు. ప్రముఖ చరిత్ర పరిశోధకులు తవ్వా ఓబులరెడ్డి ప్రవేశపెట్టిన తీర్మాణాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.

కేసులు రాజీ అయ్యేలా చూడాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.గీత

ప్రజాశక్తి - కడప

లోక్‌అదాలత్‌కు వచ్చే వివిధ కేసులు ఎక్కువగా రాజీ అయ్యేలా చూడాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.గీత అన్నారు. ఈ నెల తొమ్మిదవ తేదీన జిల్లా వ్యాప్తంగా నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో కేసులు రాజు అయ్యేవిధంగా చూడాలని ఎక్సైజ్ అధికారులు, చిట్‌ఫండ్ అధికారులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, నాల్గవ అదనపు జిల్లా జడ్జి, డిఎల్‌ఎస్‌ఎ చైర్మన్ జి.గీత, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, డిఎల్‌ఎస్ సెక్రటరీ ఎస్.కవిత సూచించారు. బుధవారం జిల్లా కోర్టులోని న్యాయ సేవా సదన్‌లో జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు, చిట్‌ఫండ్ అధికారులతో ముందస్తు జాతీయ లోక్ అదాలత్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జీలు మాట్లాడుతూ జాతీయ న్యాయసేవాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల తొమ్మిదవ తేదీన జిల్లా వ్యాప్తంగా ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందన్నారు. ఎక్సైజ్ అధికారులు చిట్‌ఫండ్ అధికారులు ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ అయ్యేవిధంగా విధంగా కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్, చిట్‌ఫండ్ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి గీత

దివ్యబలి పూజ సమర్పిస్తున్న రెవ ఫాదర్ జాల విజయభాస్కర్

నేడు ఆరోగ్యమాత తేరు

కడప అర్బన్: మరియతల్లి జయంతి వేడుకలకు కుటుంబ సమేతంగా మరియ తల్లి సన్నిదానానికి రావాలని పోరుమామిళ్ల డీన్ విచారణ గురువులు రెవ ఫాదర్ జాల విజయభాస్కర్ అన్నారు. బుధవారం ఆరోగ్యమాత పుణ్యక్షేత్రంలో దివ్వబలి పూజను సమర్పించారు. మరియతల్లి సందేశాన్ని బి.కోడూరు విచారణ గురువులు రెవ ఫాదర్ అరుణ్‌కుమార్ అందించారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ మాట్లాడుతూ సాయంత్రం 5 గంటలకు సెయింట్ మేరీస్ క్రెథిడల్ మరియాపురం చర్చి వద్ద ఖమ్మం జిల్లా క్రెథిడల్ చర్చి విచారణ గురువులు రెవ ఫాదర్ తాళ్ల లాజర్ దివ్వబలి పూజను సమర్పించారని చెప్పారు. అపంతనం తేరును ఆశీర్వదించి పురవీధులలలో తిప్పుతామని తెలిపారు. కార్యక్రమంలో సహాయ డైరెక్టర్ ఫాదర్ విల్సన్, ప్రతాప్‌రెడ్డి, జాన్, జోసఫ్, పురుషోత్తం, జయన్న, కరుణాకర్, రాజారత్నం, ఎలిజిబెత్ నీలమ్మ, మరియమ్మ పాల్గొన్నారు.

బిజెపి చేతిలో జగన్, చంద్రబాబు కీలు బొమ్మలు

రాయచోటి: బిజెపి చేతిలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి, టిడిపి అధినేత నారా చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌లు కీలుబొమ్మలుగా మారారని కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ ఎన్.తుల సిరెడ్డి అన్నారు. బుధవారం రాయచోటి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ జగన్‌రెడ్డి బజన్‌రెడ్డిగా, చంద్రబాబు నాయుడు చెక్కభజన నాయుడుగా మారడం శోచనీయమన్నారు. ఇటువంటి నాయకులు ఒకరు ముఖ్యమంత్రిగాను మరొకరు ప్రతిపక్ష నాయకులుగా ఉండడం రాష్ట్ర ప్రజల దురదృష్టమని పేర్కొన్నారు. బిజెపి వల్ల రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని పేర్కొన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీ, కడప జిల్లాకు ఉక్కు పరిశ్రమ, దుగ్గరాజుపట్నం ఓడరేవు, పోలవరం, విజయవాడ మెట్రో, విశాఖ రైల్వే జోన్, విశాఖ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ ఊసే లేదని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో ఎస్.అల్లా బకాష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఇలాంటి మోసపూరిత పార్టీలను నమ్మరని రాబోయేది కాంగ్రెస్ పార్టీ నేనని ఆయన జోష్యం చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఎండి గౌస్, చెన్నకృష్ణ, ఖాదరవల్లి, ఖదీర్, రమణమ్మ, మహమ్మద్ రఫీక్, దినకర్, నరేష్, మైసూరారెడ్డి, ఫరూక్, నరేష్ దర్బార్, ఫారుక్ పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

కడప అర్బన్: గురుపూజోత్సవం పాఠశాల విద్యాశాఖ ఈ ఏడాది విన్నూతంగా నిర్వహించిన ఆన్‌లైన్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారికి అవార్డులు ప్రకటించింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాతకడప నుంచి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఇద్దరు సాధించారు. స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్) రమహతుల్లా, మ్యాథ్స్ ప్రసాదరెడ్డి అవార్డులు సాధించారు. ఈ నెల 1న సిఇఎంటిఎ ఆధ్వర్యంలో పాఠశాల విద్యాశాఖ ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించింది. ఈ పరీక్షలో తమ పాఠశాలలో పని చేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులకు అవార్డులు రావడం గర్వకారణమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విశ్వభారతి అన్నారు. వినూత్న పద్ధతుల ద్వారా విద్యార్థులకు బోధిస్తూ పిల్లలు ఆంగ్లభాషపై పట్టు సాధించడానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. గణితంలో కొత్త రీతులతో పాఠాలు చెబుతూ విద్యార్థుల్లో గణిత సామర్థ్యాలు పెంపొందడానికి కృషి చేస్తూన్నారని తెలిపారు.

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న హెచ్‌ఎం విశ్వభారతి, ఉపాధ్యాయులు

మంత్రి ఆదిమూలపు వ్యాఖ్యలు సరికాదు : యుటిఎఫ్

ప్రజాశక్తి-కడప అర్బన్/బద్వేలు

ఏ టెక్నాలజీ ఉపాధ్యాయులకు ప్రత్యామ్నాయం కాదనే కనీస స్పృహ మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌కు లేక పోడం పట్ల యుటిఎఫ్ నిరసన వ్యక్తం చేస్తున్నదని, తక్షణం తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్‌బాబు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థి, ఉపాధ్యాయుల మధ్య నిరంతర భౌతిక సంబంధాలు ఉండటం ద్వారానే పరిపూర్ణ విద్యార్థిగా తయారవుతారని తెలిపారు. విద్యార్థికి నైతిక విలువలు, సామాజిక, శాస్త్రీయ దృక్పథం పెంపొందించేది ఖచ్చితంగా ఉపాధ్యాయుల సాన్నిహిత్యం మాత్రమేనని పేర్కొన్నారు. కార్పొరేట్లకు అనుకూలంగా సాక్షాత్తు ప్రభుత్వ మంత్రి మాట్లాడటం తీవ్ర ఆక్షేపనీయమని తెలిపారు. చదువు అంటే వ్యాపారం కాదని, రాష్ట్ర అవసరాలకు తగ్గ నూతన పౌరులను తయారు చేయడం లక్ష్య మనే విషయాన్ని మంత్రికి తెలియక పోవడం విచారకరమని పేర్కొన్నారు. సదరు మంత్రి టెక్నాలజీ ద్వారా తయారయ్యారా అని తెలిపారు. గతంలో విద్యా శాఖ మంత్రిగా ఉండి ఉపాధ్యాయులను కించపరుస్తూ మాట్లాడటం తగదని పేర్కొన్నారు. ఇప్పటికైనా మంత్రి వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకోవాలని, అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఉపాధ్యాయులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

12 నుంచి డిగ్రీ ఇన్‌స్టంట్ పరీక్షలు

కడప అర్బన్ : యోగి వేమన విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఇన్‌స్టంట్ పరీక్షలు ఈ నెల 12 నుంచి ప్రారంభమవుతాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్.ఈశ్వరరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 5వ సెమిస్టర్‌లో అన్ని పేపర్లు, ఒకటి నుంచి నాలుగవ సెమిస్టర్ వరకు ఒక్కో పేపర్ తప్పిన విద్యార్థులును పరీక్షలకు అనుమతించినట్లు పేర్కొన్నారు. ఈ పరీక్షలన్నీ యోగి వేమన విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని అబ్దుల్ కలాం కేంద్ర గ్రంథాలయంలో ఉంటాయని తెలిపారు. విద్యార్థులు ఆయా కళాశాలల నుంచి హాల్ టికెట్స్ తీసుకుని రావాల్సి ఉంటుందని పేర్కొన్నారు. హాల్ టికెట్ తో పాటు కళాశాల జారీ చేసిన గుర్తింపు కార్డును కూడా తప్పక తీసుకురావాలని తెలిపారు. ఒక్కో పేపర్ తప్పిన విద్యార్థులు విద్యా సంవత్సరం నష్టపోకూడదని భావించి యోగి వేమన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్, కుల సచివులు ఆచార్య వై.పి.వెంకటసుబ్బయ్య ఇన్‌స్టంట్ పరీక్షలు నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు.

మోక్షజ్ఞ పుట్టిన రోజు వేడుకలు

ప్రజాశక్తి-కడప అర్బన్

నగరంలోని హబీబుల్లా వీధిలో గల బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ ఉపాధ్యక్షులు షేక్.అల్లాబకాష్ ఆధ్వర్యంలో బుధవారం సినీ హీరో బాలకృష్ణ కుమారుడు నందమూరి మోక్షజ్ఞ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేశారు. ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రైతు విభాగం నాయకులు జి.లక్ష్మిరెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభిమానులు సేవా కార్యక్రమంలో ముందు ఉండాలని పిలుపునిచ్చారు. మోక్షజ్ఞ తండ్రి బాలకృష్ణ, తాత ఎన్‌టిఆర్ నటన వారసత్వాన్ని అందిపుచ్చుకుని తాతకు తగ్గ మనవడిగా, తండ్రికి తగ్గ తనయుడుగా రాబోయే కాలంలో నందమూరి వంశానికి మూడో తరం సిని జగత్తునే శాసించే విధంగా తన నటనతో ప్రజలను, అభిమానులను ఆదరించే విధంగా చిత్రాలు నిర్మించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిడిపి నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, కువైట్ మైనార్టి విభాగం కన్వీనర్ షేక్.రహమతుల్లా, రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొమ్మలపాటి సుబ్బరాయుడు, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు సంద నరేంద్ర కుమార్, టిడిపి నాయకులు ఓబుల్ రెడ్డి, క్రిస్టియన్ సెల్ పార్లమెంటు జిల్లా అధ్యక్షులు ప్రేమ్ కుమార్, 28వ డివిజన్ ఇంచార్జ్ గాజులపల్లె రాఘవ, 1వ డివిజన్ ఇన్‌ఛార్జి మురికినాటి రామాంజనేయులు, 8వ డివిజన్ ఇన్‌ఛార్జి నటరాజ్, మైనార్టీ నాయకులు షేక్. బాషా పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న లక్ష్మిరెడ్డి

ఇళ్ల కూల్చివేతను అడ్డుకున్న సిపిఎం నాయకులు

పేదల ఇళ్లు తొలగిస్తే సహించం : సిపిఎం

ప్రజాశక్తి కడప అర్బన్

భగత్‌సింగ్ నగర్‌లో పేదల ఇండ్లను తొలగిస్తే సహించమని సిపిఎం నగర కమిటీ సభ్యులు పి.చంద్రారెడ్డి, డి.ఎం.ఓబులేసు, శాఖ కార్యదర్శి రామయ్య హెచ్చరించారు. బుధవారం భగత్‌సింగ్ నగర్‌లో పేదల ఇండ్ల తొలగింపును అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 ఏళ్లుగా నివాసం ఉన్న పేదల ఇండ్లను తొలగించాలని అధికారులు ఆదేశాలు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. విద్యుత్ బిల్లులు చెల్లిస్తూ, ఇంటి పన్ను కడుతూ, అనుబంధ పత్రాలు పోంది, ప్రతి ఎలక్షన్ కు ఓటు వినియోగించుకుంటున్న వారి పై దౌర్జన్యం చేయడం భాధాకరమన్నారు. చెరువు అభివృద్ధి పేరుతో రూపాయి రూపాయి కూడా పెట్టుకుని నిర్మించుకున్న ఇండ్లను బుల్డోజర్లతో తొలగించాలని ప్రభుత్వ యంత్రాంగం ప్రయత్నం చేయడం మానుకోవాలని హితవు పలికారు. అధికార పార్టీ నాయకులు వేల ఎకరాలు ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తే పట్టించుకోని అధికారులు, పేదవాడు తమ కుటుంబానికి నీడ కోసం నిర్మించుకున్న ఇండ్లపై అధికారుల ప్రతాపం చూపడం మంచి పద్ధతి కాదన్నారు. తక్షణమే పేదల ఇళ్లు కూల్చే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సిపిఎం డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాటం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో స్థానిక బాధితులు, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

కళాశాలలపై చర్యలు తీసుకోవాలి : పిడిఎస్‌యు

ప్రజాశక్తి-కడప అర్బన్

ఉమ్మడి కడప జిల్లాలో ఉన్న ప్రయివేట్ జూనియర్ కళాశాలలు యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా సెలవు దినాలు కూడా తరగతులు నిర్వహిస్తున్నారని, ఇంటర్ అధికారుల ఆదేశాలు లెక్కచేయకుండా తరగతులు నడపడం సరైనది కాదని పిడియస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.అంకన్న పేర్కొన్నారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ జిల్లాలో కడప నగరం తప్ప, పోరుమామిళ్ల, బద్వేలు, జమ్మలమడుగు పులివెందుల, రాయచోటి పట్టణం,రైల్వే కోడూరు ప్రాంతాల్లో బుధవారం సెలవు దినం అయినప్పటికీ ముందుగానే ఇంటర్ అధికారులు సెలవు ఇవ్వాలని ప్రకటించినప్పటికీ వారిని లెక్క చేయకుండా ఇంటర్ బోర్డు ఆదేశాలను దిక్కరించి తరగతులు నిర్వహించారని పేర్కొన్నారు. విద్యార్థుల స్వేఛను హరింప చేస్తున్నారని మండిపడ్డారు. ఇంటర్ అధికారులు స్పందించి విచారణ జరిపి ఆయా ప్రైవేట్ జూనియర్ కళాశాలలు విచారణ జరిపి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ర్యాలీని జయప్రదం చేయాలి : కాంగ్రెస్

ప్రజాశక్తి-కడప

రాహుల్‌గాంధీ తలపెట్టిన భారత్ జోడో యాత్ర ఈ నెల 7వ తేదీ నాటికి సంవత్సరం పూర్తవుతుందని, కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు ఈనెల 7వ తేదీన కడప నగరంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు విష్ణుప్రీతంరెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ర్యాలీలో పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నుంచి ఎర్రముక్కపల్లి సర్కిల్, కోటిరెడ్డి సర్కిల్, చివరగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగుతుందని తెలిపారు. ర్యాలీ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అన్ని విభాగాలు, రాష్ట్ర, జిల్లా, నగర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చార్లెస్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య, పెనుబాల విక్కి, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు మామిళ్ళ బాబు, జిల్లా కార్యదర్శి గంగాధర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విష్ణు ప్రీతంరెడ్డి

ప్రత్యామ్నాయ విత్తనాల కోసం ఎదురుచూపు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

గురిజాలలో సాగుకు సిద్ధంగా ఉన్న భూమి

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో తీవ్ర వర్షాభావంతో పంటలు ఆశించిన స్థాయిలో సాగు కాలేదు. మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు భూములు పదునులై పంట సాగుకు అనువుగా మారాయి. ఈ తరుణంలో రైతులు ప్రత్యామ్నాయ పంటలైన ఉలవలు, పెసలు, అలసందలు, ఉద్దులు వంటి విత్తనాలను 80 శాతం రాయితీతో ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వం స్పందించి రాయితీ విత్తనాలను సకాలంలో అందజేయాలని రైతులు వేడుకుంటున్నారు. మండలంలో దాదాపు 1200 ఎకరాలు ప్రత్యామ్నాయ పంటల సాగుకు భూమి ఉన్నట్లు అధికారులు ఉన్నతాధికారులకు నివేదించారు. పొరుగు జిల్లాలైన అనంతపురం, సత్యసాయి జిల్లాలో రాయితీతో విత్తనాలు ఇస్తున్నారని, వైఎస్ఆర్ జిల్లాలో కూడా ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

ఎస్‌పి అన్బురాజన్‌కు టిడిపి నేతల సత్కారం

ప్రజాశక్తి - ఖాజీపేట

ఎస్‌పి అన్బురాజన్ బదిలీ నేపథ్యంలో టిడిపి నాయకులు బుధవారం ఆయనను ఎస్‌పి క్యాంప్ కార్యాలయంలో కలిసి ఘనంగా సన్మానించారు.

ఎస్‌పిని సన్మానిస్తున్న టిడిపి నాయకులు

ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ అన్బురాజన్ నీతి, నిజాయితీతోపాటు నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించారని ప్రశంసించారు. టిడిపి జిల్లా కార్యనిర్వాక కార్యదర్శి నేట్లపల్లె మల్లికార్జున యాదవ్, బి.మఠం మండల మాజీ క్లస్టర్ ఇన్‌ఛార్జి ముడమాల పోలిరెడ్డి, టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది రామిశెట్టి శ్రీనివాసులు ఎస్‌పిని సన్మానించారు. తో కలిసి రెడ్య%శీ% ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టిడిపి నేతలు ఆదిబోయిన గుర్రప్ప యాదవ్, ముడమాల చిన్నపోలేరెడ్డి పాల్గొన్నారు.

వ్యాపార సముదాయంతో ఆదాయాన్ని పెంచుకోవాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

వ్యాపార సముదాయంతో ఆదాయాన్ని పెంచుకోవాలని మెప్మా అధికారి గంగులయ్య సూచించారు. ఎస్‌బిఐ కాలనీలో బుధవారం నిర్వహించిన ఆద్య సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పొదుపు సంఘాలు, చిన్న సంఘాలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై గంగులయ్య అవగాహన కల్పించారు. చిన్న సంఘాల సమావేశాలు నిర్వహణ, లీడర్లు బాధ్యతగా పుస్తకాలు రాసుకోవడం వల్ల ఉపయోగాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన, జగనన్న మహిళ మార్ట్ జగనన్న తోడు, చిరు వ్యాపారులకు రూ.10వేలు, రెండవ విడత రూ.20 వేలు, మూడో విడత రూ.50 వేలు తీసుకొని వ్యాపార సముదాయంతో ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సి నాగమునెప్ప, నాయుడు ఆర్‌పి లక్ష్మి, ఆధ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.


సంఘ సభ్యులతో మాట్లాడుతున్న గంగులయ్య

గృహ సారధులకు బీమా నమోదు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని కె.వెలమవారిపల్లె, ఎస్‌బిఐ కాలనీ సచివాలయాల్లో గృహసారధులకు బుధవారం బీమా నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. జెసిఎస్ ఇన్‌ఛార్జి చంద్రమౌళి, సచివాలయ కన్వీనర్లు శేఖర్ నాయుడు, రమేష్, కౌన్సిలర్ రంగనాయకులు, రాయలమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గృహసారధులకు రూ.10 లక్షల బీమా ప్రకటించారన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

బీమా నమోదులో వైసిపి నాయకులు

యువత కీలకపాత్ర వహించాలి : 'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రానున్న ఎన్నికలల్లో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు ను ముఖ్యమంత్రిని చేయడంలో యువత కీలక పాత్ర పోషించాలని టిడిపి రాజంపేట నియోజకవర్గ సీనియర్ నాయకులు, ప్రముఖ విద్యావేత్త చమర్తి జగన్మోహన్‌రాజు యువతకు పిలుపునిచ్చారు. మంగళవారం రాజం పేటంలోని తన కార్యాలయంలో రాజంపేటకు చెందిన యువకులతో ప్రత్యే కంగా సమావేశమయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో రాక్షస, విధ్వంస పాలన నడుస్తుందన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే యువత కు నిరుద్యోగ భృతి కింద రూ.3 వేల రూపాయలు ఇవ్వడం, నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందా లంటే ఒక్క చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం అవుతుందన్నారు.

కల్వర్టు నిర్మాణానికి భూమిపూజ

రైల్వేకోడూరు : నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం మంగపేట ఆర్‌ఆర్-5 నూతన లే అవుట్‌లో కల్వర్టు నిర్మాణానికి ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగంపేటలో ఎపిఎండిసి సంస్థకు భూములు ఇచ్చిన నిర్వాసితుల కోసం ఏర్పాటుచేసిన లే అవుట్‌లో అన్ని వసతులు కల్పిస్తామని అన్నారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మంగంపేట బైరైటీస్ ద్వారా ఎంతోమంది ఉపాధి పొందుతున్నారని అన్నారు. ఎపిఎండిసి సంస్థ నిధుల ద్వారా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజరెడ్డి, ఎపిఎండిసి సిపిఒ సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ సుధాకర్, కాంట్రాక్టర్ సుబ్బారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి పురస్కారం

ప్రజాశక్తి-పీలేరు

పట్టణానికి చెందిన బిఎస్ రాంబాబు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడి పురస్కారం అందుకు న్నారు. మంగళవారం రాయచోటిలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా కలెక్టర్ గిరీష, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, డిఇఒ శ్రీరామ్ పురు షోత్తం చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యా యుడి సత్కారాన్ని స్వీకరించారు. బిఎస్.రాంబాబు నిమ్మనపల్లి మండలం, బండ్లపై, ప్రాథమికోన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. డిఎస్‌సి-2008 బ్యాచ్‌లో ఎంపికై ఇప్పటి వరకు తను పనిచేసిన అన్ని మండలాల్లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధికారుల మన్ననలు అందుకున్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న ఎంపియుపి స్కూల్‌లో విద్యార్థుల సంఖ్య తగ్గడంతో తిరిగి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచి, పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత బిఎస్.రాంబాబు మాట్లాడుతూ ఈ పురస్కారంతో తన బాధ్యత మరింత పెరిగిందని, విద్యార్థులకు నాణ్యమైన విలువలతో కూడిన విద్యనందించి, వారి పురోగతికి తన శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. హిందీ మన జాతీయభాష కాబట్టి మన మాతృభాషతో పాటు హిందీకి కూడా విద్యార్థులు ప్రాధాన్యతనిస్తే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుంద న్నారు. ఈ రోజుల్లో చాలామంది ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ పిల్లలను ప్రయివేట్ పాఠశాలల్లో చదివిస్తున్నారని, బి.ఎస్ రాంబాబు తన ఇద్దరు కుమా రులను ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.

పరవళ్లు తొక్కుతున్న కుందూ నది

ప్రజాశక్తి - చాపాడు

ఎగువ ప్రాంతాల్లో పడిన వర్షాలకు కుందూ నది పరవళ్లు తొక్కుతూ ప్రవహిస్తోంది. కొన్ని నెలలుగా సాధారణంగా ప్రవహిస్తున్న నీరు ఆదివారం రాత్రి నుంచి నదిలో నీటిమట్టం పెరిగింది. ప్రస్తుతం నదిలో నీటిమట్టం పది వేల క్యూసెక్కులకు పైగా పారుతోంది. కుందూ నదిలో నీరు ప్రవహిస్తుండడంతో అన్నవరం, చియ్యపాడు, ఖాదర్‌పల్లె, నాగులపల్లె, సీతారామపురం, అల్లాడుపల్లె, పెద్ద గురువలూరు, చిన్నగురువలురు గ్రామాల పరిధిలోని రైతులు వరి పంట సాగుకు సిద్ధపడుతున్నారు. ఈ నీటి ఆధారంగా ఎత్తిపోతల పథకాలు, ఫిల్టర్ల సాయంతో వరి పంట సాగు చేపడుతున్నారు. ఈ ఏడాది కుందూ నదికి నీరు అధికంగా చేరడం ఇదే మొదటి సారి.

'విశ్వకర్మ యోజన'ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

చేతివృత్తిదారులు, హస్త కళాకారులు విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ బడిగింజల విజయలక్ష్మి, జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బడిగింజల చంద్రమౌళి సూచించారు. స్థానిక విజ్ఞాన్ స్కూల్‌లో బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ యువజన పథకం కింద రూ.13 వేల కోట్లను కేటాయించారన్నారు. ఈ పథకం ద్వారా దేశ జనాభాలో దాదాపు 30శాతం మంది హస్త కళాకారులు, చేతి వృత్తిదారులకు లబ్ధి చేకూరనుందన్నారు. శిక్షణానంతరం తొలివిడత రూ.లక్ష 5 శాతం వడ్డీతో ఈ మొత్తాన్ని బ్యాంకులకు తిరిగి చెల్లించాల్సి ఉందన్నారు. రెండో విడత రూ.2 లక్షలు, మూడో విడత రూ.3 లక్షలు ఎలాంటి హామీ లేకుండా రుణ సదుపాయం కల్పిస్తారని వివరించారు. అర్హులైన కళాకారులకు అత్యాధునిక నైపుణ్యాభివృద్ధి పనిముట్లను సరఫరా చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన వారికి మార్కెటింగ్ సౌకర్యం, బ్రాండింగ్ సదుపాయం కల్పిస్తామన్నారు. ఈ పథకానికి వడ్రంగి, పడవల తయారీ, కుమ్మరి ఐదారుల తయారీ, సుత్తి ఇతర పనిముట్ల తయారీ, తాళాల మరమ్మతులు, శిల్ప కళాకారులు, స్వర్ణ కళాకారులు, తాపీ పని చేసే వారు, బుట్టలు, చాపలు, చీపుర్లు తయారీ దారులు, సంప్రదాయ బొమ్మలు తయారు చేసే వారు, రజకులు, చేపల వలలు తయారీ దారులు వంటి 18 రకాల హస్తం కళాకారులు, చేతి వృత్తిదారులు అర్హులని చంద్రమౌళి వివరించారు. చేనేత కార్మికులకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేయాలని సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ద్వారా ప్రధానమంత్రి మోడీకి వినతిపత్రం అందించినట్లు ఆయన తెలిపారు. శిక్షణ సమయంలో రోజుకు రూ.500తోపాటు ఉచిత భోజనం, వసతి సౌకర్యాలు, రూ.15 వేలు విలువ చేసే పనిముట్లు రాయితీతో అంది స్తారన్నారు. అర్హతగల వారు సమీప వార్డు, గ్రామ సచివాలయంలో ఉన్న కామన్ సర్వీస్ సెంటర్లలో ఉచితంగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

మాట్లాడుతున్న బడిగింజల చంద్రమౌళి

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రవిశేఖర్‌కు అభినందనలు

మంత్రి బొత్స అవార్డు అందుకుంటున్న డాక్టర్ పి.రవిశేఖర్

ప్రజాశక్తి - కడప

కడప ప్రభుత్వ పురుషుల కళాశాలలో జంతుశాస్త్ర విభాగాధిపతిగా పనిచేస్తున్న డాక్టర్ పి.రవిశేఖర్‌కు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. ఆ అవార్డును ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా వైజాగ్ ఆంధ్ర యూనివర్సిటీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ రవిశేఖర్‌కు అందజేశారు. డాక్టర్ పి.రవిశేఖర్ నంద్యాల జిల్లా పెసరవాయి గ్రామవాసి. ఆయన తండ్రి సత్యరాజ్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తూ ఉద్యోగ విరమణ చేశారు. ఎస్‌వి యూనివర్సిటీలో పిజి, ఎం.ఫిల్, పిహెచ్‌డి చేశారు. నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి బిఎడ్ పూర్తి చేశారు. 2011 ఎపిపిఎస్‌సి ద్వారా డిగ్రీ కళాశాల అధ్యాపకుడిగా అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో తన ప్రస్థానాన్ని మొదలుపెట్టారు. తన ప్రతిభకు చిహ్నంగా దాదాపు 45 జాతీయ, అంతర్జాతీయ పత్రికలలో తన పరిశోధనా పత్రాలను సమర్పించారు. 100 పరిశోధనా పత్రాలను వివిధ సెమినార్లలో సమర్పించారు. ఒక మైనర్ రీసెర్చ్ ప్రాజెక్టుని కంప్లీట్ చేశారు. ఎపి సిఎస్‌టి వారి యంగ్ సైంటిస్ట్ అవార్డును తీసుకున్నారు. రాజీవ్ గాంధీ నేషనల్ ఫెలోషిప్‌నకు ఎంపికయ్యారు. వీటితోపాటు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక రాష్ట్రస్థాయి ఎపి స్టేట్ సైంటిస్ట్ అవార్డు కూడా తీసుకున్నారు. కళాశాలలో కూడా వివిధ కమిటీలలో నాక్ కో-ఆర్డినేటర్‌గా, పిజి కన్వీనర్‌గా, డిబిటి కన్వీనర్‌గా పనిచేశారు. రవిశేఖర్ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భంగా కడప ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.రవీంద్రనాథ్, జంతుశాస్త్ర అధ్యాపకురాలుగా పనిచేస్తున్న డాక్టర్ వై.సావిత్రి, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. అభినందిస్తూ, శుభాకాంక్షలు తెలిపారు.

పండుగలు సంప్రదాయానికి ప్రతీకలు

వికాస్ పాఠశాలలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక బిడ్డాలమిట్టలో ప్రాంతంలో ఉన్న వికాస్ పాఠశాలలో బుధవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కరస్పాండెంట్ షేక్ రఫియా తెలిపారు. పాఠశాల ఆవరణలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు కిష్టుడు, గోపికల వేషధారణలు అందరిని అలరించాయి. కరస్పాండెంట్ రఫియా మాట్లాడుతూ పండగలు సంప్రదాయాలకు ప్రతీకలని తెలిపారు. అలాగే వడ్డెర వీధిలో ఉన్న కృష్ణాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించి, అన్నదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకుడు నజీర్, ఆలయ కమిటీ చైర్మన్ డేరంగుల రామాంజనేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జమ్మలమడుగు రూరల్ : జమ్మలమడుగు పట్టణంలోని ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక జమ్మలమడుగు శాఖ ఆధ్వర్యంలో బుధవారం శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు డాక్టర్ ఎంపీ మునిరెడ్డి కాంప్లెక్స్ వేదికగా ఘనంగా నిర్వహించారు. పూజలనంతరం గ్రామోత్సవం వైభవంగా జరిగింది. ముఖ్యఅతిథిగా వైసిపి నాయకుడు హనుమంతురెడ్డి పాల్గొన్నారు. చిన్నారులు ప్రత్యేకంగా శ్రీకృష్ణుని వేషధారణలో ఆకట్టుకున్నారు. ఎస్పీ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన కోలాటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో ప్రబోధ సేవా సమితి ప్రెసిడెంట్ రంగనాయకులు, సభ్యులు నాగరాజు, సాయి, రమణ, నారాయణరెడ్డి, నరసింహ, సందీప్, వెంకటరెడ్డి, చలపతి, మల్లీశ్వరి పాల్గొన్నారు. **కొండాపురం :** పట్టణంలోని శ్రీస్వామి వివేకానంద విద్యాలయంలో శ్రీకృష్ణా ష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల శ్రీకృష్ణుడు, రాధ, గోపిక వంటి వేషధారణలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బి.లింగేశ్వరరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** స్థానిక శ్రీకష్ణ గీతాశ్రమంలో ఉన శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో బుధవారం శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఉట్టి కొట్టే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమన్ని కళాశాల కరస్పాం డెంట్ అర్కటవేముల హరి నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేడుకలో యువత చాలా ఉత్సాహంగా పాల్గొంటారని, రంగులు కలిపిన వసంత నీళ్ల పోస్తూ ఉంటే యువత ఉట్టి కొట్టడానికి చూపించే ఉత్సాహం అందరిలో ఆనందం వెల్లివిరిసేలా చేస్తుందన్నరు. విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ముస్తఫా, కో-ఆర్డినేటర్ గౌరీ శంకర్, సలీం, దావీద్, విద్యార్థులు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో..-

ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కరస్పాండెంట్ హరి నారాయణ

కంప చెట్లు తొలగింపు

- ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి - ముద్దనూరు

ముద్దనూరు నుండి చెన్నారెడ్డిపల్లెకు వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన కంపచెట్లను బుధవారం జెసిబి యంత్రంతో తొలగించారు. రోడ్డుకు అడ్డంగా పెరిగాయని.. ఆ దారిన వెళ్లే విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్న కథనాన్ని 'ఏపుగా పెరిగిన కంపచెట్లు-విద్యార్థుల ఇక్కట్లు' శీర్షికన గత నెల 25న 'ప్రజాశక్తి'లో ప్రచురితమైంది. ఆ మేరకు అధికారులు స్పందించారు.


కంప చెట్లు తొలగించడంతో విశాలమైన రోడ్డు

ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేసింది. స్థానిక కార్యాలయంలో బుధవారం డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్ విలేకరులతో మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. ప్రతిఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ ఇప్పటి వరకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలన్నారు. ప్రైవేటీకరణ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబానీలకు దోచి పెడుతున్నారన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇవ్వకుండా రాష్ట్ర ప్రజల నోట్లో మట్టి కొట్టారని ఆవేదన వ్యక్తం చేవారు. విభజన హామీల్లో ప్రధానం కడప ఉక్కు ఇస్తామని, పార్లమెంటులో సాధ్యం కాదన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు. సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దేవిడ్‌రాజ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శివకుమార్

మహారాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు

O.S.No. 11/2023

షేక్ మాబు@ మహబూబ్‌సాహెబ్ @ మహబూబ్‌సాయబ్, S/o పీరన్‌సాహెబ్, ముస్లిం. 80సం॥లు, డోర్‌నెం.7/35 13, శ్రీనివాసనగర్, ప్రొద్దుటూరు. ...వాది

Vs

1.షేక్ జానిబీబీ, W/o అల్లాబకష్, ముస్లిం. 46సం॥లు, డోర్‌నెం.7/3448,Upstairs, శ్రీనివాసనగర్, ప్రొద్దుటూరు. ...1వ ప్రతివాది

సమను/నోటీసు

పై నెంబరు దావాను వాది Declaration right and title, Consequential Parmanent Injuction మరియు దావా పరిహారంలు రాకోరి మరియు I.A.No.15/2023 ను వాది అనుభవంనకు బంగం కలిగించకుండా Temparary Injuction మరియు I.A.No.14/2023 క్రయవిక్రయాలు జరుపకుండా Injuction ఆర్డరు కొరకు 1వ ప్రతివాది అయిన నీపైన మరికొంతమంది పైన దాఖలు చేసివున్నాడు. అట్టివాటిపై నీకు ఏవైనా ఆక్షేపణలు వున్న యెడల 9/10/2023వ తేదీన పై కోర్టు యందు ఉ॥10.30 గం॥లకు స్వయంగా కానీ, లాయరు గారి ద్వారా కానీ హాజరై తెలుపుకొనవలెను. లేనిచో నీ పరోక్షమున ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును అని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

వాయిదా తేది:9/10/2023

//By Order of the Court//

ఎన్.వి.వరప్రసాద్
అడ్వకేట్, ప్రొద్దుటూరు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, KADAPA.

O.S.No. 1267/2022

Perla Malleswar Reddy, S/o. Perla Nadipi Malla Reddy, Hindu, aged about 55 years, resident of D.No.4/11, pathagiriyapalli, Yellaturu Post, Pendlimarri Mandal, YSR Kadapa District. ...Plaintiff

Vs

Paddireddy Eswar Reddy, S/o. Peddireddy Vasudeva Reddy, Hindu, aged about 48 years, resident of D.No.58/374-11, Akkayapalli, Kadapa City & District. ...Defendant.

ప్రతివాది పరము కోర్టు నోటీసు

పై దావాలో వాదియైన పేర్ల మల్లేశ్వర రెడ్డి గారు షెడ్యూలు దాఖలా ఆస్తి తన పేర రిజిష్టరు చేయించుకొను టకు నీవు వ్రాయించియిచ్చిన సేల్ అగ్రిమెంటు 30.04. 2019 ప్రకారము చేయించనందున నీ మీద దాఖలు చేసిన పై దావాలో నీకు కోర్టు నుండి సమన్లు ముట్టనందున రాజశ్రీ కోర్టు వారు నీ యొక్క హాజరు గురించి దినపత్రికలో ప్రచురించవలెనని ఉత్తర్వులు పాలించియున్నారు. కావున నీవు 20.09.2023 వ సంవత్సరము ఉదయం 10.30 గం టలకల్లా మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఎదుట వ్యక్తిగతంగా గాని,వకీలు ద్వారా గానీ హాజరై దావా గురించి నీకేమైనా అభ్యంతరములు వుంటే తెలుపుకొనవచ్చును.లేనంతట రాజశ్రీకోర్టువారు పరోక్షంగా నీమీద దావాతీర్మాణం చేయుదురు.

(కోర్టు ఉత్తర్వు ప్రకారం ప్రచురించడమైనది)

SCHEDULE

Kadapa District, Kadapa Rural Sub District, Chinthakommadinne Mandal, Utukur Panchayati Village fields, Circar Punji D.No.563 an extent of Ac.1.13 Cents our of that an extent of Ac.0.15 cents or 0.016 Hectares with joint right including all amenities bounded by:-
East: S.Narasimhullu Land, West: Tholla Gangaiah Land, North: V.Lakshmipathi Land, South : Road.

కడప, తేది: 06.09.2023.

T.S.RANGANAYAKULU,
B.A., L.L.B.,
వాదిపరం న్యాయవాది

టిడిపిలో 25 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి - వేంపల్లె

టిడిపిలో చేరిన వారితో బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి

టిడిపి పాలనతోనే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని ఆ పార్టీ పులివెందుల ఇన్‌ఛార్జ్ బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం అలిరెడ్డిపల్లె పంచాయతీ పరిధి తూపల్లె గ్రామంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో వైసిపికి చెందిన గోఫినాధ్‌రెడ్డితోపాటు మరికొందరు స్వచ్ఛందంగా టిడిపిలో చేరారు. వీరికి బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ప్రతి ఇంటికెళ్లి టిడిపి మేనిఫెస్టోను వివరించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపికి ఓట్లు వేయాలని ఆయన ప్రజలను కోరారు. అనంతరం బిటెక్ రవి విలేకరులతో పులివెందుల నియోజకవర్గంలో టిడిపిలోకి ప్రజలు స్వచ్ఛందంగా రావడం హర్షణీయమన్నారు. తూపల్లెలో గోఫినాధ్‌రెడ్డితోపాటు మరో 25 కుటుంబాలు టిడిపిలో చేరినట్లు చెప్పారు. సిఎం జగన్‌ను ఓడించేందుకు ప్రజలు ఉత్సాహం కనబరుస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో అలిరెడ్డిపల్లె టిడిపి నాయకులు బాలకృష్ణారెడ్డి, గోపినాథ్‌రెడ్డి, డాక్టర్ సుబ్బారెడ్డి, జయచంద్రారెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, నిమ్మకాయల దర్బార్, బాలస్వామిరెడ్డి, జగన్నాథరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రామగంగిరెడ్డి, మేదర రవికుమార్, మహమ్మద్ ఇనాయతుల్లా, రఘునాథ్‌రెడ్డి, డక్కా రమేష్, జబిబుల్లా, వీరబద్ర, జబిబుల్లా, గోగుల మారుతి, తిప్పారెడ్డి, మహబూబ్ షరీఫ్, అల్లాబకష్, సుబ్బారెడ్డి. నాయకులు పాల్గొన్నారు.

భూపేష్‌రెడ్డి సమక్షంలో..

ప్రజాశక్తి - పెద్దముడియం

మండలంలోని చదిపిరాళ్ల దిన్నె గ్రామంలో బుధవారం టిడిపి ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి సమక్షంలో 15కుటుంబాలు టిడిపిలో చేరాయి. గ్రామ పర్యటనలో భాగంగా వారిని భూపేష్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. పార్టీలో చేరిన వారిలో జయ రామచంద్రారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, బుడ్డే సాహెబ్, నన్నే సాహెబ్, ఉలవల శ్రీనివాసులురెడ్డి, హుస్సేన్‌బాషా, మిన్నెళ్ల బాషా, ఆఫ్రిది, దస్తగిరి, గుండు మిన్నెల, హుస్సేన్‌బాషా, అక్బర్ బాషా తదితర కుటుంబాలు ఉన్నాయి. ఈ సందర్భంగా భూపేష రెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. ప్రతి కార్యకర్తకు సేవకుడిగా పని చేస్తానన్నారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన భవిష్యత్తుకు గ్యారంటీ ద్వారా మినీ మేనిఫెస్టోలోని అంశాలను వివరించారు. రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రిగా.. తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని భూపేష్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, పెద్ద ముడియం మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.

పార్టీలో చేరినవారితో భూపేష్‌రెడ్డి

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి

- డాక్టర్ జివి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రాష్ట్రాభివృద్ధి టిడిపితోనే సాధ్యమని ఆ పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ జివి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. చంద్రబాబు ఆదేశాల మేరకు బుధవారం ఆయన ఇంటింటికి తిరిగి ప్రజల కష్టాలను తెలుసుకుంటూ వారి భవిష్యత్తుకు గ్యారెంటీ కలిగించేలా రూపొందించిన కరప త్రాలను ప్రజలకు అందజేశారు. పేదలను ముఖ్యంగా మహి ళల ఆర్థిక స్వావ లంబనకు మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు మహానాడులో ప్రక టించిన మేనిఫెస్టో చేయూతనిస్తుందన్నారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన వస్తోందన్నారు. కార్యక్రమంలో నాగ సుబ్బరాయుడు, మధుబాబు, నరసింహులు, కాటన్ బ్రహ్మం, రాఘవ, సూర్యనారాయణ, మాజీ కౌన్సిలర్ సుబ్బరాయుడు, రాజుపాలెం మండల కన్వీనర్ ధనరెడ్డి విశ్వనాథరెడ్డి, రవి పిట్టా, శివ, ఆర్ఎస్ శీను, పెన్నా నగర్ మజీద్, మెరువా మూర్తి, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి తాటి శ్రీనివాస్ యాదవ్, మస్తాన్ గోలే, 38వ వార్డు ఇట్టే సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

కుక్కల దాడి నుంచి జింక పిల్లను కాపాడిన రైతులు

ప్రజాశక్తి-ములకలచెరువు

పిటిఎం మండలంలోని కందుకూరు పంచాయతీ పాతకందుకూరు సామల బండ వద్ద జింక పిల్లపై దాడి చేస్తున్న కుక్కలను గమనించిన రైతులు జింక పిల్లను కాపాడారు. పాతకం దుకూరు చెందిన రైతులు నారాయణస్వామి, పురు షోత్తంలు వ్యవసాయ పొ లం వద్ద ఉండగా కుక్కలు జింక పిల్లపై దాడి చేస్తుం డగా గమనించి కుక్కలను తరిమి గాయపడ్డ పిల్లకు ప్రథమ చికిత్స చేసి అటవీ అధికారులకు సమాచారం అందించారు. అటవీ శాఖ బీట్ అధికారి జింకపిల్లను అప్పగించారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, కడప

ఐ.పి.నెం.35/2023

వనిపెంట రామాంజనేయులు, తండ్రి రామయ్య, వయస్సు 59 సం॥లు, హిందూ, భూమాయపల్లె గ్రామం, ఖాజీపేట మండలం, కడప జిల్లా. ...పిటిషనర్/డెటార్

Vs

1. తప్పెట రవీంద్రారెడ్డి, తండ్రి పుల్లారెడ్డి, వయస్సు 48సం॥లు, హిందూ
2. ముమ్మడి శివారెడ్డి, తండ్రి యం.రామిరెడ్డి, వయస్సు 60 సం॥లు, హిందూ
3. నారుబోయిన రామచంద్రుడు, తండ్రి నాగయ్య, వయస్సు 59సం॥లు, హిందూ
4. ఉమ్మడి శివశంకర్‌రెడ్డి, తండ్రి యం.సుబ్బారెడ్డి, వయస్సు 59సం॥లు, హిందూ
5. తప్పెట ప్రసాద్‌రెడ్డి, తండ్రి సుబ్బారెడ్డి, వయస్సు 49సం॥లు, హిందూ
6. చంద్రఓబుల్‌రెడ్డి, తండ్రి తెలియదు, , వయస్సు 48సం॥లు, హిందూ
7. తప్పెల వెంకటసుబ్బారెడ్డి, తండ్రి సుబ్బారెడ్డి, , వయస్సు 60సం॥లు, హిందూ
8. నీలం నాగేష్ ,తండ్రి రామయ్య, వయస్సు 55 సం॥లు, హిందూ
9. నీలం కృష్ణయ్య, తండ్రి రామయ్య, వయస్సు 48సం॥లు, హిందూ
10. ముమ్మడి భాస్కర్‌రెడ్డి, తండ్రి రామసుబ్బారెడ్డి, వయస్సు 47సం॥లు, హిందూ
11. పుల్లూరు శ్రీరాములు, తండ్రి వెంకటస్వామి, వయస్సు 54సం॥లు, హిందూ
12. ముమ్మడి నాగసుబ్బారెడ్డి, తండ్రి తెలియదు, వయస్సు 52సం॥లు, హిందూ
13. పుల్లూరు చిన్నవీరయ్య, తండ్రి వెంకటస్వామి, వయస్సు 70సం॥లు, హిందూ
14. ముమ్మడి హరినాథ్‌రెడ్డి, తండ్రి రామిరెడ్డి, వయస్సు 54సం॥లు, హిందూ

పై 1రెండు 14 వారందరి నివాసం భూమయ్యపల్లె గ్రామం, ముత్తూరుపాడు పోస్టు, ఖాజీపేట మండలం, కడప జిల్లా.

15.కొండు వెంకటారెడ్డి, తండ్రి సుబ్బారెడ్డి, వయస్సు 60సం॥లు, హిందూ, నివాసం కూనేవారిపల్లె గ్రామం, ఖాజీపేట మండలం, కడప జిల్లా
16. పుల్లూరు రెడ్డయ్య, తండ్రి నరసింహులు, వయస్సు 42 సం॥లు, హిందూ, ఎక్సైజ్ కానిస్టేబుల్, బోసిరెడ్డిపల్లె గ్రామం, ఖాజీపేట మండలం, కడప జిల్లా.
17. కెనరాబ్యాంకు, రెప్రజెంటెడ్ బై ఇట్స్ మేనేజర్, ఖాజీపేట మండలం, కడప జిల్లా
18. యనమల శ్రీనివాస్ యాదవ్, తండ్రి బాలయ్య, వయస్సు 46సం॥లు, హిందూ, నివాసం భూమయ్యపల్లె గ్రామం, ముత్తూరుపాడు పోస్టు, ఖాజీపేట మండలం, కడప జిల్లా.
19. తప్పిట దీవాకర్‌రెడ్డి, తండ్రి వెంకటసుబ్బారెడ్డి, వయస్సు 40 సం॥లు, హిందూ, నివాసం భూమయ్యపల్లె గ్రామం, ముత్తూరుపాడు పోస్టు, ఖాజీపేట మండలం, కడప జిల్లా.

...ప్రతివాదులు

పబ్లిక్ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా పై తెలిపిన పిటిషనర్ తనను ఇనసాల్‌వెంట్‌గా డిక్లేర్ చేయమని పై తెలిపిన ప్రతివాదులపైన ఐ.పి.దాఖలు చేసి వున్నాడు. సదరు కేసు పై కోర్టు నందు 15.09.2023వ తేదీన ఉదయం 10.30 నిమిషములకు వాయిదా వున్నది. పై తేదీన పై గంటలకు పై తెలిపిన ప్రతివాదులు గానీ, ఎవ్వరికైన గానీ ఆక్షేపణలు వున్న యెడల వారు గానీ లేదా వారి తరపు లాయర్ కానీ హాజరు కావలెను అని పబ్లిక్ ప్రకటన.

పి.ప్రతాప్‌రెడ్డి
పిటిషనరు తరపు న్యాయవాది